# ప్రజల మాట ప్రగతి బాట

# మల్కాజిగిరి నియోజకవర్గం



## నవధాన్యాలతో వెంకన్నస్వామి దర్శనం..

ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి శనివారం నవధాన్యాలతో భక్తులకు దర్శనం ఇచ్చారు. తెల్లవారుజామునుంచే భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, తులసీ వెంకట రమణా చార్యులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి రవీంద్రా రెడ్డి , భక్తులు పాల్గొన్నారు.

*– నేరేడ్‌మెట్, అక్టోబర్ 28*

## 36మంది రౌడీషీటర్లు బైండోవర్

నేరేడ్‌మెట్, అక్టోబర్ 28: మల్కాజిగిరి, నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో 36మంది రౌడీషీటర్లను బైండోవర్ చేశారు. మల్కాజిగిరి జీహెచ్ఎంసీ కార్యాలయంలో శనివారం తాసీల్దార్ వెంకటేశ్వర్లు సమక్షాన పోలీసులు హాజరుపర్చారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ ప్రక్రియ చేపట్టామని పోలీసులు తెలిపారు. బైండోవర్ అయిన వ్యక్తులు పద్ధతిగా వ్యవహరించాలని, అసాంఘిక కార్యకలాపాలకు, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ హెచ్చరించారు.

## 30 నుంచి ఎస్‌జీఎఫ్ జిల్లా క్రీడాపోటీలు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 28: మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 30 నుంచి ప్రారంభం కానున్నాయని ఎస్‌జీఎఫ్ మేడ్చల్ జిల్లా సెక్రటరి వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా ఉదయం 9గంటలకు అండర్ -14, అండర్ -17 క్రీడాకారులకు ప్రారంభమవుతున్నట్లు చెప్పారు. షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆసక్తి ఉన్న క్రీడాకారు లు పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్, ఫొటో ఐడీప్రూఫ్, ఆధార్‌కార్డ్, గత సంవత్సరం రిపోర్టుకార్డులను అందజేయా లని కోరారు. ఇతర వివరాల కోసం బ్యాడ్మింటన్ కోచ్ ఫోన్: 9866095912లను సంప్రదించాలని ఆయన కోరారు.

## నవంబర్ 18న కార్తిక సమారాధన



ఆర్‌కే నగర్‌లోని బ్రాహ్మణ కార్యాలయంలో మాట్లాతున్న నాయకులు

మల్కాజిగిరి, అక్టోబర్ 28: మల్కాజిగిరి , ఆర్‌కే నగర్‌లోని బ్రాహ్మణ కార్యాలయంలో శనివారం బ్రాహ్మణ సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 18న మల్కాజిగిరి బృందావన్ గార్డెన్స్‌లో కార్తిక సమారాధన నిర్వహిస్తున్నట్లు మల్లాది చంద్రమౌలి తెలిపారు. వివారలకు ఫోన్ నంబర్ 9858945678, 7893498745లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత, శివరాం, దుర్గ, రుక్మిణి పాల్గొన్నారు.



మచ్చ బొల్లారంలో ఇంటింటికి ప్రచారంలో భాగంగా మార్కెట్ వద్ద ఆవులకు క్యారట్ తినిపిస్తున్న రాజశేఖర్ రెడ్డి



వినాయక్‌నగర్ డివిజన్‌లో జరిగిన సమావేశంలో పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

# సేవ చేయడానికి వచ్చాను.. ఆశీర్వదించండి


## మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి జోన్ బృందం, అక్టోబర్ 28: తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని..హాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అడ్డు ఎవరులేరని మల్కాజిగిరి నియెజవకర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం వినాయకగర్‌లో నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ప్రతి నిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే.. ఈస్ట్ ఆనంద్‌బాగ్, మచ్చ బొల్లారం, మల్కాజిగిరి, అల్వాల్ డివిజన్లలోని బస్తీలు, కాలనీల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేపట్టి ప్రచారం చేశారు. అలాగే పలు ప్రాంతాల్లో జరిగిన పార్టీ నాయకుల సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్య ర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మీకు సేవ చేయడానికి వచ్చా ను.. తనను ఆశీర్వదించాలని నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు. బస్తీల్లో నివసిస్తున్న వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. అలాగే.. పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ మురుగేశ్, మాజీ కార్పొరేటర్లు జగదీశ్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, బద్దం పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, హుడా మాజీ డైరెక్టర్ వీరేషం యాద వ్, ఖలీల్, రమేశ్, సర్కిల్ మహిళా అధ్యక్షురాలు పల్లె విజయకుమారి, నాగకుమారి, తదితరులు పాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, బీజేఆర్ నగర్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థిరాజశేఖర్ రెడ్డి



వినాయకనగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



వినాయక్‌నగర్ డివిజన్‌లోని ఎల్లమ్మ గుడిలో పూజలు నిర్వహిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి సర్కిల్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## ఇంటింటి ప్రచారానికి మంచి స్పందన



అల్వాల్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా కూరగాయలు అమ్ముతున్న మహిళలకు కారు గుర్తుకు ఓటు వేయమని అడుగుతున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, అల్వాల్, అక్టోబర్ 28: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారానికి మంచి స్పందన వచ్చిందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్‌లోని కృష్ణప్రసాద్ కాలనీ, టెంపుల్ అల్వాల్, జేజే నగర్ కాలనీలలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పెన్షన్‌లు అందజేస్తుందని అన్నారు. అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాష్‌రెడ్డి, శ్రీను, వీణ, సింధు, శ్రీమతి, రాజు, హరి, వెంకటేశ్, రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

### పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియ జేయునది ఏమనగా నా క్లయింట్ అయిన శ్రీ **చిలుకోటి వెంకట నరసింహ శ్రీనివాసరావు** తండ్రి సూర్యనారాయణ R/o. ఇ.నం. 30-194/3/403, జయ శ్రీ ప్లాజా, మహాదేవి కాలనీ, నిస్సీ స్కూల్-2, పాత సఫిల్‌గూడ, రామకృష్ణపురం, హైదరాబాద్, తెలంగాణ 500056 మునుపు తనను **శ్రీనివాసరావు చిలుకోటి** అని పిలిచేవారు మరియు రికార్డులలో కూడా అదే పేరు ఉందియున్నది. ఆయన అధికారికంగా తన పేరును **చిలుకోటి వెంకట నరసింహ శ్రీనివాసరావు**గా మార్చుకున్నారు మరియు తన అధికారిక రికార్డులలో అవసరమైన మార్పులు కూడా అధికారికంగా చేయించడం జరిగినది. అందువలన నా క్లయింట్ పేరు ఇకపై **చిలుకోటి వెంకట నరసింహా శ్రీనివాసరావు** అని పిలవబడుతుంది మరియు వ్రాయబడుతుంది మరియు అతని మునుపటి పేరుతో ఎటువంటి లావాదేవీలు జరగవు.

సం/- **ఎస్.వెంకటేష్ గుప్త**, న్యాయవాది
నెం. 16-2-146/33/3/1, మలక్‌పేట్,
హైదరాబాద్- 500 036. **ఫోన్: 9441118231**

**IN THE COURT OF HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD**

**FA I.A.No. 781 of 2023**
**In**
**F.A.No. 316 of 2023**

BETWEEN:
Potnuru Sridhar ...Petitioner/Appellant
AND
D.Amaralingeshwar Rao @ D. Linga Rao ...Respondent/Opposite Party

To,
D. Amaralingeshwar Rao @ D. Linga Rao,
S/o.D. Narayana Rao,
Aged about: 50 Years;
Occ: Business; R/o. H.No.12-1-508/B/34,
Sripuri Colony, Near: Moulali Railway Quarters, Lalapet,
Secunderabad-500017. T.S.

Please take Notice that the above FA I.A.No. 781 of 2023 in F.A.No. 316 of 2023 is posted for your appearance in the above Appeal on 14-11-2023. If you fail to attend before the Hon'ble Court in the above Appeal on 14-11-2023 at 10:30 A.M. the matter will be decided Exparte.

**\\ BY ORDER OF THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD **

**Sd/- JYOTHI STANLEY**
ADVOCATES & ASSOCIATES
Advocates Offices: # Flat No.101,
In First Floor, MCH No. 10-3-1/2/1, Sangamitra Apts, East Marredpally, Secunderabad.
Telangana-500003.
Ph: 9848947278, 9985667278

Hyderabad, 29-10-2023

**IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE; MEDCHAL-MALKAJGIRI DIST; AT MALKAJGIRI.**
**O.S.No.71 /2022**

Between:
Smt.P. Mahalakshmi. ...Plaintiff
and
Sri.D.Harish & others. ...Defendants

To.
**2. Smt. Shaganti Shankaramma.** W/o. Late Shaganti Anthaiah. Aged 72 years. Occ; Agriculture, R/o 28-49, Naredmet, Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dst.
**3.The Radha Krishna House Building Society Ltd.** Rep., by its Secretary. Mr.K.Manikya Rao S/o Late. Veeraiah. Aged 42 years. Occ; Business R/o LIG. B-39. Dr.A.S.Rao Nagar. Kapra Municipality. Medchal-Malkajgiri Dist.

Please take notice that the Plaintiff herein filed the above suit for Declaration. The said suit stands posted for your appearance on 13-11-2023 at 10-30 A.M. in the above said court. Hence you are hereby required to appear on 13-11-2023 at 10-30 A.M. in the above said court, failing which the matter will be decided in your absence.

Sd/- **BH. RAVI KUMAR, RAVI KANTH, T.S.SINGH,** Advovates
Counsel for the Plaintiff.
8-1-284/179,
O.U.COLONY. SHAIKPET. Hyderabad